


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
సెప్టెంబరు 3, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## ఒక్కరోజే 9వేల మెట్రిక్ టన్నుల యూరియా : మంత్రి తుమ్మల

## ప్రమాదకరస్థాయి దాటి ప్రవహిస్తున్న యమున





# కవిత సస్పెన్షన్



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం

ప్రకటన విడుదల చేసిన పార్టీ నేతలు

హరీశ్, సంతోష్‌పై వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన కేసీఆర్

**ఆమె తీరు పార్టీకి నష్టం కలిగించేలా ఉందనే అభిప్రాయం**

ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై బీఆర్ఎస్ సస్పెన్షన్ వేటు వేసింది. పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు.. బీఆర్ఎస్ క్రమశిక్షణ వ్యవహారాల బాధ్యులు, పార్టీ ప్రధాన కార్యదర్శులు సోమ భరత్‌కుమార్, తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవలి కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు నష్టం కలిగించే రీతిలో ఉన్నాయని బీఆర్ఎస్ అధిష్టానం భావించింది. కవిత వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన కేసీఆర్..ఆమెను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

హైదరాబాద్: మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్ లక్ష్యంగా కవిత చేసిన వ్యాఖ్యలను పార్టీ అధినేత కేసీఆర్ తీవ్రంగా పరిగణించినట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ, సీబీఐకి అప్పగించాలనే నిర్ణయం నేపథ్యంలో కవిత చేసిన ఆరోపణలు పార్టీకి తీవ్ర నష్టం కలిగించాయనే అభిప్రాయం ఆయన వ్యక్తం చేసినట్లు తెలిసింది. సోమవారం అర్ధరాత్రి వరకు ఎర్రవల్లి నివాసంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మరికొందరు సీనియర్ నేతలతో సుదీర్ఘంగా చర్చించిన కేసీఆర్.. పార్టీ ప్రయోజనాలు, కేడర్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కవితపై సస్పెన్షన్ వేటుకు ఆదేశించినట్లు సమాచారం. ఇకపై కవిత చేసే ఆరోపణలు, విమర్శలకు స్పందించాల్సిన అవసరం లేదనే అభిప్రాయం కేసీఆర్ వ్యక్తం చేసినట్లు తెలిసింది. పార్టీని ఏకతాటిపై



# తుమ్మిడిహట్టి వద్దే ప్రాణహిత-చేవెళ్ల

- వైఎస్ ఆశయ సాధనకు చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మడిహెట్టి వద్దే నిర్మిస్తాం
- వ్యవసాయం దండగ కాదు పండగ
- ఎస్ఎల్‌బిసి టన్నెల్‌ను పూర్తి చేసి రంగారెడ్డి జిల్లాకు నీరు అందిస్తాం
- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన మేరకు చేవేళ్ళ ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మడిహెట్టి వద్దే నిర్మిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వివాదం నేపథ్యంలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. వ్యవసాయం దండగ కాదు పండగ చేయాలని, రైతును రాజు చేయాలని వైఎస్ కన్న కలలను తాము సాకారం చేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ప్రాణహిత చేవేళ్ళను పూర్తి చేస్తామని, రంగారెడ్డి జిల్లాకు నీరు అందిస్తామని, ఎస్-ఎల్‌బిసి టన్నెల్‌ను పూర్తి చేసి రంగారెడ్డి జిల్లాకు, నల్లగొండలో ఫ్లోరైడ్‌తో బాధ పడుతున్న వారిని ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని దస్ పల్లా హెటల్‌లో వైఎస్ ప్రాణ మిత్రుడైన కెవిపి రాంచందర్ రావు ఏర్పాటు చేసిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సేంద్రీయ ఎరువులను ప్రోత్సహిస్తున్న సుభాష్ పాలేకర్, డాక్టర్ సి.నాగేశ్వరరావు, సి.పద్మకు వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డును అందించారు. సుభాష్ పాలేకర్‌కు కెవిపి తన మనవళ్ళ



ఆ నివేదిక ఆధారంగా

# చర్యలొద్దు

కాళేశ్వరంపై కమిషన్ నివేదికను సీబీఐకి రిఫర్ చేయొద్దు

ఎన్‌డీఎస్ఏ, ఇతర రిపోర్టుల ఆధారంగా దర్యాప్తు జరపవచ్చు..

మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు

కేసీఆర్, హరీశ్‌కు ఊరట

ఏపీలపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలన్న ధర్మాసనం

విచారణ అక్టోబర్ 7కు వాయిదా

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ నివేదిక ఆధారంగా పిటిషనర్ల (కేసీఆర్, హరీశ్‌రావు)పై ఎలాంటి చర్యలు చేపట్టవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ ఘోష్ నివేదికను సీబీఐకి రిఫర్ చేయవద్దని స్పష్టం చేసింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ), ఇతర నివేదికలపై సీబీఐ ఆధారపడవచ్చని తెలిపింది. ఈ

# నేను క్షమించినా ప్రజలు క్షమించరు: మోదీ

ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు నా తల్లిని అవమానించారు

ఇది దేశంలోని తల్లులు, సోదరీమణులకు జరిగిన అవమానం

ప్రతి వీధిలో, పట్టణంలో ఈ నేతలను గట్టిగా నిలదీయండి

మహిళా స్వయంసహాయక సంస్థ ఆవిర్భావంలో మోదీ



పట్నా: బిహార్‌లో రాహుల్‌గాంధీ చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో మోదీ తల్లి దివంగత హీరాబెన్‌నుద్దేశిస్తూ కొందరు విపక్షనేతలు అవమానకరంగా మాట్లాడిన ఉదంతంపై ప్రధాని మోదీ తొలిసారిగా ఆవేదనాభరితంగా స్పందించారు. బిహార్‌లో మహిళల నైపుణ్యాభివృద్ధికి కృషిచేసే కొత్త 'బిహార్ రాజ్య జీవిక నిధి సహకార సంఘ్ లిమిటెడ్'ను మంగళవారం ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించి లక్షలాది మంది మహిళలనుద్దేశించి మోదీ ప్రసంగించారు. " దివంగత నా మాతృమూర్తికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదు. రాజకీయాలకు దూరంగా ఉండిపోవడమే ఆమె చేసిన తప్పా? ఆమెను మాత్రమే దూషించాల్సిన అవసరం ఏమొచ్చింది?" అంటూ గద్గద స్వరంలో మోదీ తన ప్రసంగాన్ని మొదలెట్టారు. " నా తల్లిని అవమానించిన బిహార్ ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలను నేను క్షమిస్తానేమోగానీ దేశంలోని ప్రజలెవ్వరూ వారిని క్షమించబోరు. ఒకరి తల్లిని దూషించిన వారిని ఇంకొకరు పొరపాటున కూడా క్షమించబోరు. తల్లిపై దారుణదూషణోదంతంలో ఆర్జేడీ%-



# త్వరలో ఉద్యోగులకు హెల్త్‌కార్డులు

**8న విధివిధానాలు ఖరారు**


**ఉద్యోగుల జెఏసి నేతలతో జరిగిన భేటీలో కేబినెట్ సబ్ కమిటీ హామీ**

**త్వరలో పెండింగ్ బిల్లులు క్లియర్**

హైదరాబాద్ : ఉద్యోగుల హెల్త్ కా ర్డు లు త్వరలో మంజూరు అవుతాయని , ఉద్యోగుల ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ప్ర భుత్వం చర్చలు జరిగినట్లు తెలంగాణ ఎంప్లాయిస్ జా యింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాసరావులు తెలిపారు. ఉద్యోగుల ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కో సం రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు మంగళవారం స చివాలయంలో రాష్ట్ర కాబినెట్ సబ్ కమిటి , అధికారుల కమిటితో తెలంగాణ ఎంప్లొయీస్ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. పెండింగ్ సమస్యల పరిష్కారం లో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క , ఐటీ, పరిశ్రమల శాఖల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి %-% రామ కృష్ణారావు ఆధ్వర్యంలోని నవీన్ మిట్టల్, సందీప్ కుమార్ సుల్తానియా, బి. ఎం.డి. ఏక్కా, లోకేష్ కుమార్, క్రిస్టినా చోంగ్తు, రఘునందన్ రావు, కృష్ణభాస్కర్ అధికారుల కమిటీతో తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావులు మీడియాతో మా ట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పటినుంచో ఏ దురుచూస్తున్న నగదు రహిత చికిత్స కొరకు హెల్త్ కా ర్డులు మంజూరు చేస్తామని 8న ఈ విషయంలో

# సాయినగర్ గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం

పాల్గొన్న చింతలపాటి దంపతులు





హైదరాబాద్, వార్త మిర్రర్ : నాగోల్ సాయి నగర్ ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు... గణేష్ మండపం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమం తుమ్మల జగదీష్ బాబు, విజయలక్ష్మి దంపతులు, సంతోష్, శిరీష దంపతులు, చింతలపాటి శ్రీనివాస్, ఆశా దంపతులు పాల్గొన్నారు.













# శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

### యువత సేవా భావాన్ని పెంపొందించుకోవాలి: గొల్లూరి గణేష్ సాగర్





హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ డిపో రోడ్డు శాంతినగర్ కాలనీలో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్ హాజరయ్యారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల ఉత్సవాలతో యువతలో ఆధ్యాత్మిక భావంతో పాటు సేవా దృక్పథం అలబడుతుందని, స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో బాలాజీ బైక్ జోన్ అధినేత పవన్ రెడ్డి, జశ్వంత్ రెడ్డి, మణికంఠ గౌడ్, రక్షిత్ రెడ్డి , శివానంద సాగర్ , అజయ్ రెడ్డి, భరత్ రెడ్డి, క్రాంతి, హరి ప్రసాద్, వినయ్, సంతోష్, అజయ్ గౌడ్,లిఖిత్ రెడ్డి,కట్టా తరుణ్ ,మహేశ్వర్ రెడ్డి ,సాయి,మనోహర్ కాలనీ ప్రజలు మహిళలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఒక్కరోజే 9వేల మెట్రిక్ టన్నుల యూరియా: మంత్రి తుమ్మల



రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచడానికి కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. ఒక్క రోజులోనే రాష్ట్రానికి 9వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా మరో 5వేల మెట్రిక్ టన్నులు చేరనున్నట్లు వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్, వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటుందని తెలిపారు. ఇంకా వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఎరువులను రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లో పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

# బాలాపూర్ చౌరస్తాలో కాళేశ్వరం నివేదికపై సబితా ఇంద్రారెడ్డి ధర్నా

**సీఎం డౌన్ డౌన్ నినాదాలతో మారుమోగిన బాలాపూర్ చౌరస్తా**

**కాళేశ్వరం తెలంగాణ జీవనధా ..-సబితా ఇంద్రారెడ్డి**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... సెప్టెంబర్.. 02: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కెసిఆర్ ని బద్నామ్ చేసేందుకు కాళేశ్వరం పైన వేసిన గోష్ కమిషన్ పైన అగ్నిజ్వాలలై భగ్గుమన్న మహేశ్వరం నియోజకవర్గం గులాబీ దండు.మంగళవారం మహేశ్వరం నియోజకవర్గము పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లెల్లగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి నల్ల జెండాలు, కండువాలతో పాదయాత్రగా జయశంకర్ సార్ విగ్రహం వరకు వెళ్లి పూలమాలలు సమర్పించి, వినతి పత్రాన్ని అందజేశారు నిరసన తెలియజేస్తూ కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా కక్ష సాధింపు రాజకీయాలు అని అగ్ని జ్వాలలై భగ్గుమన్న గులాబీ శ్రేణులు సీఎం డౌన్ డౌన్తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ పై కేసుల సిగ్గు సిగ్గు.. కాంగ్రెస్, బిజెపి కుట్రలు నశించాలి అంటూ నిరసన నినాదాలు తో బాలాపూర్ చౌరస్తా గులాబీ శ్రేణుల ఆగ్రహ జ్వాలల నిరసనలతో దద్దరిల్లిపోయినది.. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును బీడు భూమిలో నీళ్లు పారేలా చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని ప్రశంసించారు.నిరసనలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు,.. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తోందని సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు .ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని కథలు సృష్టించి, కమిషన్ పేరుతో కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని అన్నారు.కాళేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు నీరందించిన ఘనత కేసీఆర్ ది అని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది పియు ఘోష్ కమిషన్ కాదు %-% పీసీసీ కమిషన్ అని సబితా ఇంద్రా రెడ్డి ఎద్దేవా చేశారు.జూదములో కౌరవులు గెలిచారు, కానీ యుద్ధంలో పాండవులు గెలిచారు.,..కెసిఆర్ మీద ఎన్ని ఎంక్వైరీలు పెట్టినా చివరికి న్యాయమే గెలుస్తుంది అని అన్నారు.కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే అన్నట్లు కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు వారి తెలివి లేని తనానికి నిదర్శనమని తెలియజేస్తూ ,.. వారు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే,..కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్ లు, 21 పంప్ హౌజులు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలోమీటర్ల గ్రావిటి కెనాల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టిఎంసీల ఉపయోగం... వీటన్నింటి సమాహారం కాళేశ్వరం అని తెలుసుకోవాలని అన్నారు. కాలేశ్వరంపై కాంగ్రెస్, బిజెపిల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు..... వారికి ప్రజలే సరైన బుద్ధి చెబుతారు




అని అన్నారు కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి దండగా అనుకున్న వ్యవసాయాన్ని పండుగగా మార్చిన అపర భగీరథుడు, తెలంగాణ రాష్ట్ర సాధకులు కెసిఆర్ అని కొనియాడారు .పూర్తికాని ప్రాజెక్టులతో తెలంగాణ రైతాంగం అవస్థలు పడుతుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలోనే కాలేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించిన కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు, తెలంగాణకు శ్రీరామరక్షగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని బద్నాం చేసేందుకే ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్, అటు కేంద్రంలోని బిజెపి పార్టీలు దొంగ నాటకాలాడుతున్నాయి అని అన్నారు. పిసి గోష్ కమిషన్ నివేదికలో కేవలం కాంగ్రెస్ – బీజేపీ పార్టీలకు చెందిన మంత్రులు, నాయకులు మాట్లాడిన మాటలే ఉంటాయని, ఇదంతా ఒక బోగస్ కమిషన్ మాత్రమేనని అన్నారు.త్వరలో కాంగ్రెస్ , బీజేపీ లకు సమాధి కట్టే మరో తెలంగాణ ఉద్యమం మొదలు కాబోతున్నది అని తెలిపారు.

# కోదాడ - జడ్చర్ల రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**





మిర్యాలగూడ, సెప్టెంబర్ 2:- (వార్త మిర్రర్) జడ్చర్ల–కోదాడ హైవె విస్తరణ పనులు వేగవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తో కలిసి మంగళవారం రోడ్డు విస్తరణ కోసం తొలగించాల్సిన భవన నిర్మాణాలకు వేసిన గుర్తులను (మార్కింగ్ వేసిన) పరిశీలించిన ఎమ్మెల్యే పలువురు భవన యజమానులను నష్టపరిహారం డబ్బులు అందాయా లేదా అన్న విషయం స్వయంగా అడిగి తెలుసుకున్నారు.భవిష్యత్ అవసరాల దృష్ట్యా చేపట్టిన రోడ్డు విస్తరణలో నిర్మాణం కోల్పోతున్న నష్ట పరిహారం పొందిన ఇళ్ల, దుకాణాల యజమానులు తమ నిర్మాణాలు తొలగించి సహకరించాలని కోరారు. ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ ఎదుట అంబేద్కర్ భవనం కోసం గుర్తించిన స్థలంలో అంబేద్కర్ భవనం ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ పౌంటైన్ నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. .. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ నష్ట పరిహారం పొందిన భవనాల యజమానులు ఆర్ అండ్ బీ నిబంధనల మేరకు భవనాలు తొలగించడంతో పాటు మున్సిపల్ శాఖ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ వదిలి కొత్త నిర్మాణాలు చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు 33 కోట్ల మేరకు లబ్ధిదారులకు నష్ట పరిహారం అందజేశామని, వారసత్వ వివాదాల కారణంగా మరో 6 కోట్ల మేరకు చెల్లింపులు జరపాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డిఇఇ వెంకన్న, ఆర్ఐ ఠాకూర్ రామక్రిష్ణ, సర్వేయర్ ఖదిర్ పాల్గొన్నారు.

## 255 సర్వేనెంబర్ బాధితులకు పట్టాలు ఇవ్వాలని

**తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 02 ( వార్త మిర్రర్): నారాయణపూర్ మండల కేంద్రంలోని 255 సర్వేనెంబర్బాధితులకు పట్టాలు ఇవ్వాలని హైకోర్టు ఆ రైతులకు వెంటనే పట్టాలు చేయాలని ఆర్డరు ఇచ్చినప్పటికీ అమలు చేయడం లేదని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు అనంతరం డిప్యూటీ తాహసిల్దార్ మమత కి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ 60 ఏళ్ల నుండి రాళ్లు రెప్పలు తీసి శారీరక శ్రమ చేసి దున్నుకునటువంటి రైతులకు.పట్టాలు ఇవ్వకపోవడం శోచనీయమని గత 20 ఏళ్లుగా పట్టాల కోసం తిరుగుతుంటే అధికారులు ఐదుసార్లు సర్వే చేసి.. విచారణ పేరుతో కాలయాపన చేయడంతోహైకోర్టుకు పోవడం జరిగింది హైకోర్టు ఆ రైతులకు వెంటనే పట్టాలు చేయాలనిఆర్డరు ఇచ్చినప్పటికీఅధికారులంతా నిర్లక్ష్యం చేస్తున్నారు.ఈ భూముల పైన రాజకీయ కుట్రలు దాగి ఉన్నవనిఅనుమానం వ్యక్తం చేసినారు.గత 20 ఏళ్లుగా ఎన్ని%అ%పోరాటాలు చేసిన,కాలయాపన చేసే ఉద్దేశ్యం ఏమిటని రెవెన్యూఅధికారులను ప్రశ్నించడం జరిగింది వెంటనే పట్టాలు ఇవ్వకుంటే ఎన్నిపోరాటాలకైనా వెనకాడమని తెలిపారు. హైకోర్టు ఆర్డర్ ను బేకాతలు చేసినట్లయితే రాజ్యాంగ పదవుల్లో ఉన్నటువంటి రాజకీయ నాయకుల కుట్రలను బహిర్గతం చేస్తామని అన్నారు రాజకీయ నాయకుల ఒత్తిడిలకు పట్టాలు చేయకుండా ఆపినట్లైతే ఎమ్మార్వో పై అధికారులు చర్యలు



తీసుకునే వరకు పోరాడుతామని అన్నారు.కబ్జాలో ఉన్నటువంటి రైతులను విచారణ చేసి వెంటనే పట్టాలు ఇవ్వాలి హైకోర్టు ఆర్డర్ ను వెంటనే అమలుపరచాలి రాజ్యాంగ పదవుల్లో ఉన్నటువంటి నాయకుల కుట్రలను తిప్పి కొట్టాలి పేద రైతులను బాధ పెట్టకుండా చెప్పులు అడిగే వరకు తిప్పకుండా బే షరతుగా పట్టాలు వెంటనే ఇవ్వాలిఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు చిలువేరు అంజయ్య, మెగావత్ నరసింహ నాయక్, బానోత్ బాలకృష్ణ నాయక్, చిలుకూరి అంజయ్య, చిలువేరు అంజయ్య, చిలువేరు యాదయ్య, చిలువేరు కృష్ణయ్య, శివాజీ, అరుణ్ నాయక్, అంజయ్య, కిరణ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కాలనీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన ప్రసాద వితరణ

సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 02 ( వార్త మిర్రర్ ):యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో గల (మర్రిగూడెం) కొత్త కాలనీ గణపతి నవరాత్రుల సందర్భంగా వినాయకుడి మండపం వద్ద సోమవారం రోజున సర్వేల్ (మర్రిగూడెం) కొత్త కాలనీ ఆధ్వర్యంలో వినాయకుడికి ప్రత్యేక పూజలు జరిపించి, అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కంచర కుంట్ల రాంరెడ్డి అన్న సంస్థాన్ నారాయణపురం మండలం భద్రాద్రి న్యూస్ విలేకర్ బోయ అనిల్ కుమార్ శాలువాతో సన్మానించి వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణపతి నవరాత్రి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అలాగే ఆ వినాయకుడి ఆశీస్సులు అందరి మీద ఎల్లవేళలా ఉండాలని భగవంతని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు యూత్ డైనమిక్ లీడర్ చిలక రాజు రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు సుక్క స్వామి, సర్వేల్ మాజీ సర్పంచ్ కట్టెల బిక్షపతి, టిఆర్ఎస్



మండల అధ్యక్షుడు నరి నరసింహ, టిఆర్ఎస్ నాయకులు నలపరాజు పద్మ స్వామి, చిలక రాజు విజయ్, కట్టెల మహేష్, బాలగోని క్రాంతి, ఈసం రామకృష్ణ, పంది మల్లేష్, పంది వెంకటేష్, బోయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేసిన సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

గణేష్ నవరాత్రుల్లో భాగంగా గచ్చిబౌలిలోని అంజయ్య నగర్ సగర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర సతీసమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతర జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం మాజీ అధ్యక్షులు బంగారి నర్సింహ్మా సగర, యాదాద్రి అన్నదాన సత్రం అధ్యక్షులు కే పి రాములు సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర, అంజయ్య నగర్ సగర సంఘం గౌరవ సలహాదారులు గౌని మన్యంకొండ సగర, మోడల నరసింహ సగర, కొండ శ్రీను సగర, మోడల ఆంజనేయులు సగర, కొండ బాలస్వామి సగర, అధ్యక్షులు దిండి చెన్నయ్య సగర, ప్రధాన కార్యదర్శి గడ్డపార రవి సగర, కోశాధికారి మోడల రవికుమార్ సగర, ఉపాధ్యక్షులు దిండి తిరుపతయ్య సగర, గుంటి కృష్ణ సగర, సూర రాజు సగర, కొండా కురుమయ్య సగర, ఎర్రం శెట్టి రాజు సగర, యువజన సంఘం అధ్యక్షులు కే పి వెంకటేష్ సగర, ప్రధాన కార్యదర్శి కాజా సగర, కోశాధికారి గౌని సత్యనారాయణ, సలహాదారులు రామకృష్ణ సగర, దిండి సాయిబాబా సగర, వెంకటేష్ సగర, యువజన సంఘం సభ్యులు భీమేష్ సగర, మోహన్ సగర, గంగాధర్ సగర, మహిళా సంఘం



కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.



## మల్లాపూర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న..యేలిమేటి అమరేంద్ర రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... సెప్టెంబర్.. 02: మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మల్లాపూర్%-%బాలాపూర్ గ్రామంలో మల్లాపూర్ గణేశ్ ఉత్సవ సమితి సహా వివిధ సంఘాల ఆధ్వర్యంలో గణేశ్ పూజలు, అన్నదాన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేంద్ర రెడ్డి హాజరై గణనాథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ చేశారు ఈ కార్యక్రమంలో వంగేటి మధుసూదన్ రెడ్డి, ఆచన్ శ్రీనివాస్, రాజేష్ ఠాకూర్, టిల్లు, అఖిల్, రంగయ్య, వెంకటేష్, నరేందర్ అరేకర్, అరవింద్ గౌడ్, సురేశ్ గౌడ్, అంజా అషిక్, విజయ్, రఘువేందర్, ఆనంద్, ఎ. ప్రశాంత్, కె. అరవింద్, జి. శ్రీనివాస్, కె. శివ, సురేశ్, శ్రీనివాస్ రెడ్డి, సీతారాం రెడ్డి, శివరెడ్డి, ఉమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## రంగారెడ్డి జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేష్ లడ్డుని 3 లక్షల 85 వేలకు వేలం పాటలో దక్కించుకున్న తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ఫణింద్ర భార్గవ్

ఎల్బీనగర్, 2 సెప్టెంబర్: గణేష్ నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో విఘ్నేశ్వరుడి పూజా కార్యక్రమంలో కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద అలంకరణలు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిమజ్జనోత్సవం ఊరేగింపు నిర్వహించారు. ముందుగా కమిటీ సభ్యులు లడ్డు వేలం పాటను ఏర్పాటు చేశారు. పోటా పోటీగా జరిగిన లడ్డు వేలం పాటలో గణనాధుని లడ్డును 3.85 లక్షల రూపాయలకు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ఫణీంద్ర భార్గవ్ కైవసం చేసుకుని తన భక్తిని చాటుకున్నారు. నవరాత్రులు పూజలు అందుకున్న విగ్నేశ్వరుడి లడ్డను కైవసం చేసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఫణీంద్ర భార్గవ్ వెల్లడించారు.



## గట్టుప్పల మండల కేంద్రంలోని కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ప్రత్యేక ప్రతినిధి సెప్టెంబర్ 02 (వార్తా మిర్రర్ ):

నల్గొండ జిల్లా గట్టుప్పల మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగినది కార్యక్రమానికి గట్టుప్పల మండల తహసిల్దార్ రాములు పాల్గొన్నారు. ఒక్కొక్కరికి ఒక లక్ష నూటపదహారు రూపాయల (1,00,116 )చెక్కును అందజేసినారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నామని జగన్నాథం మాట్లాడుతూ ప్రభుత్వము పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది అందులో భాగంగానే కల్యాణ లక్ష్మి కార్యక్రమం భాగంగా పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలోమండలం పార్టీ అధ్యక్షులు నామని జగన్నాథం పట్టణ శాఖ అధ్యక్షులు సామల యాదయ్య అధ్యక్షులు తెరటుపల్లి కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షులు గిరి శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ నామని బుచ్చయ్య , ఉపాధ్యక్షులు రావుల రమేష్ మహమ్మద్ అబ్బాస్ పగిళ్ల శంకరయ్య జాజుల యాదయ్య వీరమల్ల మల్లేష్ బెదరకోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను అందుకున్న వారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మరియు మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.



## మృత్తిని కుటుంబానికి భరోసా

**- కాయితి ఆశాదీప్ రెడ్డి**

కల్వకుర్తి సెప్టెంబర్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:–కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన లస్కర్ శ్రీను ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాయితి ఆశాదీప్ రెడ్డి స్పందించి మంగళవారం వారి కుటుంబానికి రూ"20 వేల రూపాయలు సహాయం అందజేసి లస్కర్ శ్రీను కుటుంబానికి అండగా ఉంటామని అధైర్య పడవద్దనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి, జయసింహారెడ్డి, బాలక్రిష్టి, ఆనంద్, అశోక్, మల్లేష్ గౌడ్, పాండు, జాంగిర్, జంగయ్య, ఇదమ్మయ్య , కృష్ణయ్య, బాలస్వామి, సర్వేశ్వర్, ఆంజనేయులు, చంద్రయ్య, వెంకటయ్య, కిష్టయ్య, సుల్తాన్, జావిద్, శివ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆగస్టు మాసానికి యాదాద్రి భువనగిరి జిల్లా మొదటి స్థానం

### హైదరాబాద్ లో హౌసింగ్ పీ.డీల సమావేశంలో ప్రశంసా పత్రం అందుకున్న ప్రాజెక్ట్ డైరెక్టర్ అండ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆగస్టు మాసంలో రాష్ట్రస్థాయిలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. రెండు విడతల్లో 9,495 ఇండ్లు మంజూరు కాగా 7,730 ఇండ్లకు మార్కింగ్ ఇవ్వగా ఇందులో బేస్మెంట్ లెవెల్ 4,951 రూమ్ లెవెల్ 833, స్లాబ్ లెవల్ 226 ఇండ్లు పూర్తయ్యాయి ఇప్పటివరకు లబ్ధిదారుల ఖాతాలో రూ 44.94 కోట్లు జమ చేసినట్లు తెలుస్తుంది. యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై నిరంతరం పర్యవేక్షణ స్థానిక ఎమ్మెల్యేల ప్రోత్సాహంతో అదనపు కలెక్టర్, ఉన్నతాధికారులు, ఎంపీడీవో లు, తహసిల్దార్ లు, ఎం పి ఓ లు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచారు, ఇండ్ల నిర్మించుకునేలా లబ్ధిదారులకు ప్రోత్సహించడం వారికి సహకరించడం తోపాటు సమీక్షలు క్షేత్ర పర్యటనలు నిర్వహించారు హైదరాబాదులో హౌసింగ్



పీడీల సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి విపి గౌతం సిఈ చైతన్యకుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ప్రాజెక్టు డైరెక్టర్ అండ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ పీడీ విజయ్ సింగ్, ఎం శ్రీరాములు, నాగేశ్వరరావు,పలువురు అధికారుల కృషి ఫలితంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రథమ స్థానంలో నిలిచింది,

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### యూరియా కొరత నివారించాలి

### విష జ్వరాలను అరికట్టాలి.. సిపిఎం ధర్నా వినతి పత్రం అందజేత


మిర్యాలగూడ ,సెప్టెంబర్ 2:-( వార్త మిర్రర్) ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో డీఏఓ శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ సిపిఎం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన వాడవాడన ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు అధ్యయన యాత్రలు చేశామని తెలిపారు. సర్వే బృందాలకు ప్రజలు అనేక సమస్యలను దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. ప్రధానంగా గ్రామాలలో పారిశుధ్యం లోపించి విష జ్వరాలు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు లేక ప్రజల అల్లాడిపోతున్నారన్నారు. మౌలిక వసతులు కల్పించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచి కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను తీర్చాలని కోరారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.




అరులైన వారందరికీ పెన్షన్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం ఒన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బావాండ్ల పాండు, నాయకులు సత్యనారాయణరావు, గాదె పద్మ, తిరుపతి రామ్మూర్తి, ఎండి.అంజద్, పిల్లుట్ల సైదులు, మణుల అరుణ, ఊర్మిళ, గోవర్ధనమ్మ, చౌగాని వెంకన్న, రామచంద్ర, లక్ష్మీనారాయణ, నగేష్, సైదమ్మ, నాగేశ్వరరావు, రవి నాయక్, ఆశీర్వాదం, కృష్ణయ్య, కరీం, జహంగీర్ పాల్గొన్నారు.

# నేడు రోడ్డు నిర్మాణం కొరకై జనార్దన్ రెడ్డి పాదయాత్ర

- నిధులు మంజూరైనా జరగని పనులు
- మాదారం నుంచి రాచాలపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలి
- బీజేపీ రాష్ట్ర నాయకులు ముచర్ల జనార్ధన్ రెడ్డి



కల్వకుర్తి ఊర్కొండ సెప్టెంబర్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలంలోని మాదారం గ్రామం నుంచి ఊర్కొండ మండల0 వరకు బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాదయాత్రను చేపట్టారు. ఈ పాదయాత్రకు మద్దతుగా జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి రానున్నాడు.మాదారం నుంచి రాచాలపల్లి వరకు బీటీ రోడ్డు మంజూరు అయినా పనులు చేపట్టకపోవడంతో నేడు..ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావిస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి రోడ్డు పనులు తక్షణమే మాదారం నుండి రాచాలపల్లి వరకు చేపట్టాలని (బుధవారం) ఉదయం 10 గంటల కు మాదారం నుండి ఊర్కొండ మండలం వరకు పాదయాత్ర చేపట్టానన్నారు. కావున నాయకులు,కార్యకర్తలు వివిధ గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవతం చేయగలరని కోరారు.

# 42% శాతం బీసీ రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వంనిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..

### జాతీయ బిసి సంక్షేమ సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షులు వల్లెపు మాధవరావు...



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ను అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీకర్ సమక్షంలో అసెంబ్లీలో తీర్మానం చేయడం సాగతిస్తున్నామని శేరిలింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షులు మాధవరావు పత్రిక ప్రకటన లో తెలిపారు . రెండోసారి గవర్నర్ దగ్గరికి చేరిన బిల్లు మొదటిసారి అమలు చేయలేకపోయారని. రెండోసారైనా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్ అమలు చేసే తీరాలని . అసెంబ్లీలో తీర్మానం చేసి సమయం వృధా చేసే విధంగా వారి కార్యాచరణ ఉండకూడదని. రిజర్వేషన్ కల్పించడం వలన బీసీలకు విద్య. ఉద్యోగం . రాజ్యాధికారంలో వాటా కోసం ఎం.పీ రాజ్య సభ ఆర్ కృష్ణయ్య, బిసి ప్రజలు సంవత్సరాల తరబడి ఉద్యమాలు చేస్తున్నామని. అసెంబ్లీ తీర్మానంతో పబ్బం గడపకుండా 10, రోజుల వ్యవధిలో గవర్నర్, కేంద్రంలో బిల్లు ఆమోదించి తెలంగాణ బిసి ప్రజలకు న్యాయం చేయాలని అధ్యక్షులు వల్లెపు మాధవరావు కోరారు.



# బి ఆర్ ఎస్ పార్టీ నేత ఆదేశాలను శిరసా వహిస్తాం.. మిద్దెల మల్లారెడ్డి



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : కల్వకుంట్ల కవిత ని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం హర్శించదగిన విషయంపార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన పని చేసిన వారికి ఇదే గతి తప్పదు అని శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి అన్నారు. మంగళవారం రోజు మా పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన కన్న బిడ్డ అయినా గాని పార్టీకి వ్యతిరేకంగా ఉంటే సస్పెండ్ చేయడం జరిగింది.ఇది చాలా మంచి పరిణామమని మేము భావిస్తున్నాము అయితే పార్టీలో ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తులు చాలా జాగ్రత్తగా మాట్లాడాలి వారి మాటలు ప్రజల పైన ప్రభావం చూపుతాయి కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటాయి కావున కవిత ఈ మధ్యలో మాట్లాడిన తీరు బాగాలేదని పార్టీ వర్గాలు ఆలోచించి ఈరోజు పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది ఇట్టి విషయాన్ని శేర్లింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ శ్రేణులు స్వాగతిస్తున్నాయి అని కావున ముందు ముందు ఎవరైనా పార్టీ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.




# అంబరాన్ని అంటిన జనసేనని జన్మదిన వేడుకలు.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్02

కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ వ్యవస్థాపకులు గౌరవ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకను జనసైనికులు, వీర మహిళలు మరియు జనసేన పార్టీ నాయకుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోరుట్ల పట్టణంలో నెలకొల్పిన జనసేన పార్టీ నియోజకవర్గ మట్టి గణపతి మండపం వద్ద ఉదయం వినాయక మరియు హనుమాన్ పంచామృత అభిషేకాలతో వేడుకను ప్రారంభించి తదుపరి మహా అన్నప్రసాద వితరణను నిర్వహించారు. ఆ తరువాత జనసైనికులు, వీర మహిళలు మరియు నాయకుల సమక్షంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ చేయించి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వోడ్నాల రామారావు సురేష్, అనిల్,విజయ్ సాయికృష్ణ, కరుణాకర్, అభినవ్, రంజిత్,సురేష్, సంపత్,ఆనంద్, నాగార్జున, రాకేష్, నరహరి,గణేష్, గంగాధర్ మరియు అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ మండల గ్రామ పంచాయతీల వార్డు ఓటర్ తుది జాబితా ప్రజలకు అందుబాటులో ఉంచాము

మిర్యాలగూడ , సెప్టెంబర్ 2:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీల తుది జాబితాను ప్రజల కోసం మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నోటీసు బోర్డుపై పెట్టారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ఎడిఎహెచ్ డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ మాట్లాడుతూ 46 పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ జాబితాను ఆయా పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 నిర్వహణ కొరకు గ్రామ పంచాయతీల వార్డు ఫోటో ఓటర్ల జాబితాలు పోలింగ్ స్టేషన్ల జాబితాను తుది ప్రచురణ చేసి ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. అభ్యంతరాలు స్వీలరించిన అనంతరం చేర్పులు మార్పుల జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆమోదం అనంతరం ప్రజల సమాచారం నిమిత్తం నోటీసు బోర్డులపై పెట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపిఓ మాతంగి రమేష్, సూపరింటెండెంట్ పి. కరుణాకర్ రావు, ఎస్ఎ పాషాపాల్గొన్నారు.



# వినాయక మండపాలను సందర్శించిన కృష్ణమూర్తి చారి..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : వినాయక నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు, కే కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి చారి వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎల్ఐజీ భారతి నగర్ ఉత్సవ కమిటీ వినాయక మండపాన్ని దర్శించుకుని వినాయకుని విగ్రహం కొరకు 10,022 రూపాయలు విరాళంగా అందించారు, రామచంద్రపురం బొంబాయి కాలనీ, వార్ యువసేన వినాయకుని దర్శించుకుని యువసేన సభ్యులకు 5,000 రూపాయల చెందాను అందజేశారు. కీర్తి మహల్ రావణ్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్న ప్రసాదం కొరకు 5,000 చెందాను అందజేశారు, ఎల్ఐజి కాలనీ వాయుసేన యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్న ప్రసాదం కొరకు 5,000 చందా అందజేశారు, ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి, రాజేందర్ చారి, సాయి వెంకట హర్షా చారి, అనిత ,శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ వినాయక నవరాత్రులను ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్న యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించి, ఆ వినాయకుని కృపా కటాక్షములతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.

# కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్0 2( వార్త మిర్రర్) సెప్టెంబర్ 07 ఆదివారం రోజు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలోసంస్థాన్ నారాయణపూర్ మండల ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడునుఉచిత వైద్య శిబిరం వేదిక నారాయణపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయం 9 గంటల నుండి 50 సంవత్సరాల వయసు పైబడిన వారు ఇట్టి అవకాశం సద్వినియోగపర్చుకోగలరు.ముఖ్య గమనిక కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారు. అని సిరిపంగి బాలకృష్ణ కంకణాలగూడెం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు



### మహాకాల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఎ నగర్ లో వినాయక చతుర్థి సందర్భంగా మహాకాల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సోమ వారం సాయంత్రం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రజాప్రనిధులు స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పిసిసి జెనరల్ సెక్రటరీ వి. జగదీశ్వర్ గౌడ్, స్థానిక మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, వీరమల్ల వీరేందర్ గౌడ్, మన్నేపల్లి సాంబశివ రావు, యలమంచి ఉదయ్ కిరణ్, పెద్ద సాంబ శివ రావు, తాండ్ర రాంచందర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్ లతో పాటు స్థానిక నాయకులు దోర్నాల రవికుమార్ గౌడ్, కె. రాంబాబు, సురేష్ యాదవ్, కొండాఅశోక్ గౌడ్, నవీన్ నేత, బాలు మహేందర్, హరి, నాగ రాజు, రాజు, శ్రీకాంత్ రాయికోడ్, పత్తి ప్రవీణ్, నర్సింలు, సతీష్ , సుమన్, టి.సతీష్, సత్యరాజ్ , ఎస్. రాజురెడ్డి, బాయికాడి శ్రీకాంత్, హీరా వర్ధన, నరేందర్ , ఓంకార్, రాఘువేంద్ర , చందు, తదితరులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం కీ దాతలు గా జక్రం గంగాధర్, కన్నేబోయిన కుమార్ యాదవ్, కమలాకర్ చౌదరిలు స్వామి వారి వద్ద అన్నవితరణ కార్యక్రమంలో తమవంతు గా భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమంలో సత్య రాజ్ జన్మదిన సందర్భంగా వి. జగదీశ్వర్ గౌడ్ స్వామి వారి సన్నిధిలో శాలువ కప్పి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

# గణనాధుని ఆశీస్సులతో అన్నదానం

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జవహర్‌నగర్ కాలనీలో వినాయక విగ్రహం వద్ద మంగళవారం భక్తి శ్రద్ధలతో పూజలు జరిగాయి. గల్లీ గల్లీ మార్మోగిన జయజయధ్వానాలతో గణనాథుని సేవకులు విఘ్నేశ్వరుడిని ఆరాధించారు. మహిళలు, పిల్లలు, యువత కలిసి పాల్గొనడంతో ప్రాంతం పండుగ సందడితో కిక్కిరిసిపోయింది.ఈ వేడుకలో భాగంగా త్రిముఖ గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. మాజీ కౌన్సిలర్, సంఘ అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్ పర్యవేక్షణలో సుమారు రెండువేల మందికి పైగా భక్తులకు మహాప్రసాదం వడ్డించారు. “ప్రతి ఏడాది ఇదే విధంగా వినాయక ఉత్సవాలను విశేషంగా నిర్వహిస్తున్నాం. భక్తుల విశ్వాసం మాకు తోడ్పాటుగా నిలుస్తోంది” అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ ప్రధాన అతిథిగా హాజరై వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు పటాన్‌చెరువు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, కాంగ్రెస్ నేత రెడ్డి రఘునాథ్ రెడ్డి, హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ పాల్గొని గణనాధుని ఆశీస్సులు కోరుకున్నారు.





### నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన వేడుక

### బ్యాండ్ బాజా ఆటపాటలతో నృత్యాలు చేస్తూ గంగమ్మ ఒడికి తరలిన గణనాథుడు

వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

వనస్థలిపురం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక నవరాత్రి ఉత్సవాలని వైభవంగా నిర్వహించారు. మంగళవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనస్థలిపురం నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రాపర్తి రవీందర్ నాయి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ గణేశుడు కర్తవ్య నిర్వహణ దీక్షుడు గణపతిని భక్తిశ్రద్ధలతో వేడుకుంటే ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు లభిస్తుందని తెలిపారు. అనంతరం స్వామివారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి వాహనంలో భారీ ఊరేగింపుగా ఆటపాటలతో నృత్యాలు మధ్య గణనాధుని గంగమ్మ ఒడికి చేర్చారు ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు రాపర్తి రవీందర్ నాయి, గడ్డం సత్యనారాయణ నాయి, గడల రాజు నాయి, కామోజీ నరసింహనాయి, ఎస్ బిక్షపతి నాయి, కె నర్సింగ్ నాయి, మనుకోటి ధన్వంత, మధు, ఈశ్వర్ నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కెసిఆర్ హరీష్ రావులపై కాంగ్రెస్ కుట్ర పూరిత రాజకీయం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 2కెసిఆర్ హరీష్ రావులపై కుట్రపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తు కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన కమిటీ రిపోర్టు వల్ల వారిని ఎదుర్కోలేక రేవంత్ రెడ్డి, కక్షపూరిత ధోరణి వల్ల కక్ష పూర్వకంగా సిబిఐకి అప్పజెప్పడాన్నీ నిరసనగా మంగళవారం రాయికల్ మండల కేంద్రంలో పార్టీ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఎలిగేటి అనిల్, బర్కం మల్లేష్ కోఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న కార్యకర్తలు నాయకులు రహదారిపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో శివాజీ చౌరస్తా మెయిన్ రోడ్డు పై ఎక్కడికక్కడ వాహనాలు స్తంభించిపోయాయి. కాగా కొద్దిసేపు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం రాయికల్ ఎస్సై సుధీర్ రావు సిబ్బందితో అక్కడికి చేరుకొని ఆందోళన కారులను సముదాయించి అక్కడి నుండి పంపించేయడంతో తెలంగాణా తల్లి విగ్రహం వద్దకు ర్యాలిగా వెళ్లి పూలమాల వేసి కాళేశ్వరం నీళ్లతో జలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ మండల నాయకులు మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు ,మైనార్టీ అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయి కుమార్, శ్రీరాముల సత్యనారాయణ, కన్నక మహేందర్, నాయకులు ఎలుగందుల లింగం గౌడ్ , పోతనేని రాజేందర్ గౌడ్, డా.రఘునాథ్ ,రమాపతిరావు,ప్రశాంత్ రావు, నీలి రమేష్ , సుతారి తిరుపతి,సంతోష్ రావు, సత్యం గౌడ్, శివనీతి గంగారెడ్డి , తలారి బాబ్లు , రాంప్రసాద్ ,భానవత్ వెంకటేష్ , శ్రీనివాస్ రావు ,భూక్య లక్ష్మి, దారవత్ శ్రీను, భూక్యశంకర్ నాయక్,అలుపట్ల లక్ష్మణ్ , సింగిరెడ్డి జలపతి రెడ్డి, ఆకుల నరేష్, దువ్వక సురేష్, భూపతి హరీష్,అంబల్ల రాంరెడ్డి, బేతి లక్ష్మరెడ్డి ,రాజనర్సయ్య, రవీందరరావు, నర్సింగరావు , పెండెం గణేష్ , నర్సయ్య, వినోద్, మహేష్ , రాంచంద్రం , నరేష్, ముత్యపు రాజు, అరికెల్ల రాజు, లింగన్న, గంగాధర్, నాగరాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




## బాలికల పాఠశాలలో
## విద్యార్థులకు వీధి కుక్కల నియంత్రణపై అవగాహన

మిర్యాలగూడ , సెప్టెంబర్ 2:-( వార్త మిర్రర్) వీధి కుక్కల బారిన పిల్లలు, పెద్దలు బారిన పడకుండా నియంత్రణకై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నల్లగొండ పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ రమేష్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని జడ్పి గర్ల్స్ హై స్కూల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వీధికుక్కలను మునిసిపల్ ఆధ్వర్యంలో పట్టుకుని తీసుకో వస్తే కుటుంబ నియంత్రణ, రాబిస్ ఇంజక్షన్ లు ఇచ్చి అవి కరిసిన మనుషులకు ఏమి కాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తమ శాఖ సంపూర్ణ సహకారమిస్తుందన్నారు. కుక్కలు కారవడానికి వచ్చినప్పుడు ముడుచుకుని కూర్చోవాలని ఆయన సలహా ఇచ్చారు. విద్యార్థులకు రాబిస్ వ్యాధి మీద అవగాహన, రాబిస్ వ్యాక్సినేషన్ మీద అవగాహన, కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు శంకర్రావు, జూలకంటి వెంకట్ రెడ్డి, స్కూల్ హెడ్మాస్టర్ విజయకుమారి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్వేత, రవి పాల్గొన్నారు.



## అమ్మ పేరు మీద మొక్కలు నాటుదాం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 2

అమ్మ పేరు మీద మొక్కలు నాటి సంరక్షించి భావితరాలకు బాసటగా నిలవాలని పలువురు అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండల వ్యాప్తంగా అమ్మ పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. కాగా మండలంలోని వీరాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మ పేరుతో మొక్కలు నాటే (ఏక్ పేడ్ మాకే నామ్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... సమాజంలో అమ్మ అంటే అందరికీ గౌరవమని, ఇలాంటి అమ్మ పేరుతో నాటిన మొక్కను అంతే గౌరవంగా పెంచితే అది వృక్షమై కొన్ని తరాలకు నీడ గాలిని అందిస్తుందని, పండ్ల మొక్క అయితే పండ్లతో కడుపు నింపుతుందని, మనిషి జీవితంలో అమ్మ మాదిరిగానే ప్రతి అవసరాన్ని తీర్చే మొక్కకు అమ్మకిచ్చినంత గౌరవం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, కారోబార్ ప్రశాంత్, నాయకులు దిండిగాల రామస్వామి, మాద రాజేశం, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయునికి సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 02

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వీరాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ఎస్జీటీ టీచర్ గా విధులు నిర్వహించి ఇటీవల బయో సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతిపై అల్లీపూర్ ఉన్నత పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు కన్నవేణి మల్లారెడ్డి ని వీరాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలు కప్పి,మేమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన వీరాపూర్ పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్, తోటి సహచర పాఠశాలల ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అల్లీపూర్ లో మున్నూరు కాపు నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 2

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ లో మున్నూరు కాపు కార్యవర్గం మంగళవారం రోజున ముగిసినందున, అదే రోజు జరిగిన సంఘ సర్వ సభ్య సమావేశం తరువాత, మున్నూరు కాపు సంఘ సభ్యులందరూ కలిసి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎంబారి నర్సారెడ్డి, ఎంబారి వెంకటేష్ జేసీబీ, ఎంబారి రమేష్, ఎంబారి రాజేందర్ వ/ నారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కి తమదైనా శైలిలో కృషి చేస్తామని అన్నారు. ఎన్నుకున్న పెద్దమనుషులకు, సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా పాత పెద్ద మనుషులు, సంఘ సబ్యులు అందరు ఎన్నికైన నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.



## పవన్ కళ్యాణ్ జన్మదినం ఉచిత అల్పాహార వితరణ
## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ , సెప్టెంబర్ 2:-( వార్త మిర్రర్)

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా సినీ హీరో, ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఫ్యాన్స్ దాతృత్వం వహించి సుమారు 200 వందల మందికి ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.పవన్ ఫ్యాన్స్ సేవా కార్యక్రమం చేసేందుకు ముందు ఉండాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బియం నాయుడు, కార్యదర్శి కూట రాంబాబు, జెడ్పి యనగండ్ల లింగయ్య ,సింగు రాంబాబు తరుణ క్లబ్ అధ్యక్షులు క్యామా వెంకటేశం, వనిత డైమండ్ కార్యదర్శి నక్కమంగతాయి, ముత్యాల లక్ష్మీ నారాయణ, గని, విక్కి, వేణు, శివ, సందీప్, దుర్గ, అశోక్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## వినాయక చవితి అన్న ప్రసాద వితరణలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ , సెప్టెంబర్ 2:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం ఈదులగూడ బొడ్రాయి వద్ద శ్రీ ఆంజనేయ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో 31వ వినాయక చవితి వార్షికోత్సవ భాగంగా మంగళవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ప్రారంభించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాలరెడ్డి, కాంగ్రెస్ నాయకులు చల్ల వెంకన్న, పుట్టపాక శ్రీను, మండల కాంగ్రెస్ నాయకులు కాంతరెడ్డి, రమేష్ నాయక్, పాతూరి శరత్, యూత్ కాంగ్రెస్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు పార్వతి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మనికేశ్వరి నగర్ లో ఘనంగా
## వైయస్ వర్ధంతి జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 2 ... మాజీ ముఖ్యమంత్రి దివంగత వై.యస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం మాణికేశ్వరి నగర్ లో వైయస్ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోడి.సి.సి. ప్రధాన కార్యదర్శి వరికుప్పల రవి, అనిల్, ఆముల శ్రీనివాస్, జి. వెంకటేష్, లింగయ్య, వర్ధ, డైనెల్, కె. నర్సింహ, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 02( వార్త మిర్రర్):

మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని దండుగుల రాములమ్మ గాలయ్య జ్ఞాపకార్థంగా కుమారులు దండుగుల నగేష్ అన్నప్రసాద దాతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో దోనూరు వీరారెడ్డి, ఉప్పల లింగస్వామి, దిండిగుల ప్రభాకర్, సుర్వి దయాకర్, ఉప్పల రమేష్,గడ్డం స్వామి, చత్రపతి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అధైర్య పడొద్దు అండగా మేము ఉంటా

### - మాజీ సర్పంచ్ లు అనిల్, నిఖిల్ రెడ్డిలు,

కల్వకుర్తి ఊర్కొండ సెప్టెంబర్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలం ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన దుబ్బ భాస్కర్ వారం రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జకినాలపల్లి మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఊర్కొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మాధారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ ఆర్థిక సహాయంగా రూ" 10,000 రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. బాధిత కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఊర్కొండ మండల అధ్యక్షులు కొమ్మగోని వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు దుబ్బ మల్లేష్, ఇప్పపహాడ్ గ్రామ అధ్యక్షులు బాల్రాజ్ గౌడ్, మాజీ సర్పంచ్ వనజ బాలస్వామి, మాధారం శ్రీనివాస్ గౌడ్, దుబ్బ యాదయ్య, సల్వాది నాగరాజు, మాజీ వార్డ్ మెంబర్ గోరటి చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు జెట్టి హరికృష్ణ, మాడుగుల మల్లేష్, దుబ్బ మల్లేష్, దుబ్బ వెంకటయ్య, నెల్లికుదురు కుమార్, దుబ్బ బాలస్వామి, దుబ్బ నరేష్, దుబ్బ రాజు, దుబ్బ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



## బాలాపూర్ గణేష్ ని దర్శించుకున్న కాంగ్రెస్ శ్రేణులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ....సెప్టెంబర్.. 02: మహేశ్వరం నియోజక వర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల బాలాపూర్ లో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణనాథుని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మత్స్య సహకార కార్పొరేషన్ చైర్మన్ మెట్టుసాయి ముదిరాజ్ గారు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం గడ్డి అన్నారం మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొని వారిని కమిటీ సభ్యులతో కలిసి సత్కరించడం జరిగింది. అనంతరం బడంగ్ పేట్, అల్మాస్ గూడ లోని గణేశులు దర్శించుకోవడం జరిగింది.



## ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 2

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఇటిక్యాల గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహించడం జరిగింది... యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏలేటి జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నాయకుడిగా, నిరుపేదల ఆశాజ్యోతిగా పేరుగాంచిన డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 2న ఇటిక్యాల లో జరుపుకుంటాము అని తెలియజేస్తూ వై.ఎస్.ఆర్. తన పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజల అభిమానాన్ని ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తెచ్చారు. అదే విధంగా, ఆయన చేపట్టిన పాదయాత్ర, ప్రజల సమస్యలను దగ్గరి నుండి తెలుసుకోవడం వంటివి ఆయనను ప్రజలకు మరింత చేరువ చేశాయి. ఆయన ఆకస్మిక మరణం రాష్ట్ర రాజకీయాల్లో ఒక శూన్యతను సృష్టించింది. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు, ప్రజల సంక్షేమం కోసం ఆయన పడిన తపన ఇప్పటికీ ప్రజల గుండెల్లో వారు నిల్చిపోయారు అని అన్నారు.. ఇట్టి కార్యక్రమం లో ఆదిరెడ్డి, అంజిరెడ్డి, శేఖర్, శ్రీనివాస్ యాదవ్, నారాయణ రెడ్డి,విష్ణు, రాజారెడ్డి,స్వామి, సాయగౌడ్,, పుల్లూరి రాజు,కాటిపిల్ల గంగారెడ్డి,రంజిత్, రాజేందర్ గౌడ్,రాంరెడ్డి,శ్రీధర్, గంగరాజాం తదితరులు పాల్గొన్నారు.